


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 226 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-



# అంతరిక్షంలో తొలి ప్రైవేటు అడుగు
## స్పేస్ వాక్ తో మస్క్ రికార్డు

**అక్షరవిజేత హైదరాబాద్ :** మనం కలలో కూడా ఊహించనివి.. అతడు సాధ్యం చేసి చూపిస్తాడు.. మనం 'కల్కి' సినిమాలో చూసినవి కళ్ల ముందు కనిపించేలా చేస్తాడు.. ఆ బుర్ర పాదరసం కంటే మహా చురుకు.. ఇక అతడి ఆలోచనలు మరింత వేగం.. ఓ 20 ఏళ్లు ముందుకు ఆలోచిస్తారా? అన్నట్లుగా ఉంటాయి అవి. అద్భుతమైన ఫీచర్లతో టెస్లా వంటి సూపర్ కార్ ను తీసుకొచ్చినా.. స్పేస్ ఎక్స్ వంటి అంతరిక్ష ప్రయాణానికి కంపెనీని స్థాపించినా.. రూ.4 లక్షలు పెట్టి ట్విటర్ ను కొనుగోలు చేసినా.. ఏదైనా సంచలనమే. వీటి సరసన మరో ప్రత్యేకత సాధించారు.

### స్పేస్ ఎక్స్.. సూర్

'స్పేస్ ఎక్స్'.. ప్రపంచ అపర కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన సంస్థ అనే సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సంస్థ చెరిగిపోని రికార్డును సొంతం చేసుకుంది. తొలిసారి అంతరిక్షంలో ప్రైవేట్ స్పేస్ వాక్ ను నిర్వహించింది. ఈ మేరకు చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు జరిగినవన్నీ ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగిన స్పేస్ వాక్ కే. మస్క సంస్థ చేపట్టింది మాత్రం అంతరిక్షంలో తొలి ప్రైవేట్ స్పేస్ వాక్.

### ఆ ప్రాజెక్టు పేరు పొలారిస్ డాన్..

తొలిసారి ప్రైవేటు స్పేస్ వాక్ చేపట్టిన ప్రాజెక్టు పేరు 'పొలారిస్ డాన్'. ఇక్కడ డాన్ అంటే ఇంగ్లిష్ లో సూర్యోదయం అని. దీనిని Dawn గా చదువుకోవాలి. ఈ ప్రాజెక్టు కింద ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మంగళవారం నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపింది స్పేస్ ఎక్స్. ఈ క్రూ డ్రాగన్ క్యాప్సుల్ ప్రస్తుతం భూమి చుట్టూ చక్కర్లు కొడుతోంది.

### అడుగేసింది వీరే..

పోలారిస్ డాన్ కింద వెళ్లిన స్పేస్ ఎక్స్ క్యాప్సూల్ నుంచి జేర్డ్ ఇస్సాక్ మన్, సారా గిల్లి ఒకరితర్వాత ఒకరు బయటకు వచ్చి స్పేస్ వాక్ చేశఆరు. స్పేక్ ఎక్స్ రూపొందించిన స్పేస్ సూట్ ను పరీక్షించారు. కాగా, వ్యోమగాములు స్పేస్ వాక్ చేసిన మొదటి ప్రైవేట్ మిషన్ ఇదే. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్ ఎక్స్ పరికరాలనే వినియోగించడం మరో ప్రత్యేకత. కాగా, మస్క్ మరో మూడేళ్లలో ప్రపంచ తొలి ట్రిలియనీర్ (రూ.85 లక్షల కోట్లు)గా అవతరించనున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. మూడేళ్ల కిందట సామాజిక మాధ్యమం ట్విటర్ ను రూ.3 లక్షల కోట్లకు పైగా వెచ్చించి కొనుగోలు చేసిన మస్క్.. దాని పేరు 'ఎక్స్'గా మార్చారు.

## సీతారాం ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి తీరని లోటు : కేసీఆర్



**అక్షరవిజేత హైదరాబాద్ :** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) జాతీయ ప్రధాన కార్యదర్శి, సీతారాం ఏచూరి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్ర శేఖర్ రావు సంతాపాన్ని ప్రకటించారు. సామ్యవాద భావాలు కలిగిన ఏచూరి, విద్యార్థి నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీకి కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యునిగా అంచలంచలుగా ఎదిగి ప్రజా పక్షం వహించారని.. వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. సీతారాం ఏచూరి మరణం భారత కార్మిక లోకానికి, లౌకిక వాదానికి తీరని లోటని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఏచూరి మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కాగా, కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి కన్నుమూశారు. ఆయన వయసు 72 ఏళ్లు. సీపీఎం ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ ఎంపీ అయిన ఏచూరి.. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాలలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు కొన్ని రోజుల నుంచి అక్కడే చికిత్స చేపడుతున్న విషయం తెలిసిందే. శ్వాసకోస సమస్యతో బాధపడుతున్న ఏచూరి ఇవాళ మరణించినట్లు ఆ పార్టీ ప్రకటించింది

## సకల దేవతల గణాలకు గణపతి విగ్నేశ్వరుడు

**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్.**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పట్టణం లోని స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కుంభం రేణుక రాజేందర్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్...ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ పట్టణ ప్రజలంతా భక్తి శ్రద్ధ లతో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు, ఇంకా ఈ కార్యక్రమం లో 7 వ వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## ఇక నైరుతి రుతుపవనాల ఉపసంహరణ..! అక్టోబర్ 15 నాటికి తిరోగమనం..!




**అక్షరవిజేత హైదరాబాద్ :** ఈ నెల 19 నుంచి 25 మధ్య నైరుతి రుతుపవనాలు దేశం నుంచి తిరోగమించే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం గురువారం తెలిపింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ ఒకటిన కేరళను తాకుతాయి. జూలై 8 వరకు దేశవ్యాప్తంగా విస్తరిస్తుంటాయి. సెప్టెంబర్ నాటికి వాయువ్య భారతం నుంచి ఉప సంహరణ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 17 నుంచి తిరుగోమనం మొదలై.. అక్టోబర్ 15 నాటికి తిరుగుముఖం పడుతాయి. వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణకు వారం రెండోభాగంలో పరిస్థితులు అనుకూలంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ నాలుగు నెలల రుతుపవనాల సీజన్ ప్రారంభమైన జూన్ ఒకటి నుంచి దేశంలో 836.7 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

సాధారణం 772.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదైంది. వాయువ్య భారతంలో 4శాతం, మధ్య భారతంలో 19శాతం, దక్షిణ భారతంలో 25శాతం ఎక్కువ వర్షాపాతం రికార్డయ్యింది. రాబోయే రెండు రోజుల్లో రుతుపవనాలు బలహీనపడుతాయని వాతావరణశాఖ నిపుణులు తెలిపారు. తిరుగుముఖం పట్టిన రుతుపవనాలు గంగా మైదానం ద్వారా బంగాళాఖాతంలో ప్రవేశిస్తుంటాయి. ఈ క్రమంలో ఈశాన్యం నుంచి తిరోగమనం చెందడంతో వీటిని ఈశాన్య రుతుపవనాలుగా పేర్కొంటారు. వీటితో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలుంటాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు.

# ఎస్సీ మహిళా నిరుద్యోగులు ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఎస్సీ మహిళా నిరుద్యోగులు ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.యస్.సి కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులైన షెడ్యూల్డ కులాల మహిళలకు కుట్టు మిషన్లతో ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తదనంతరం ఉచిత కుట్టు మిషన్ పంపిణీ ద్వారా స్వయం ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు.టైలరింగ్ శిక్షణకు కనీస విద్యార్హత 5వ తరగతి చదివి, వయస్సు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలు గల వికారాబాద్ జిల్లాలో నివసించే నిరుద్యోగ షెడ్యూల్డు కులాల మహిళలకు ఉచిత స్వయం ఉపాధికై 66 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత ఉచిత కుట్టు మిషన్ మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ పత్రాలైన ఆధార్ కార్డ్, కులం, ఆదాయం, విద్యార్హతలు, పాస్ ఫోటో సైజు (2) ఫోటోలతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యస్.సి కార్పోరేషన్, రూమ్ నెం.12, రెండవ అంతస్తు కలెక్టరేట్ కార్యాలయం, వికారాబాద్ నందు సెప్టెంబర్ 20 లోగా సమర్పించాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని యస్.సి నిరుద్యోగ మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. వికారాబాద్, తాండూర్, పరిగి, కోడంగల్ ప్రాంతాలలో నెలకొల్పిన శిక్షణ సెంటర్లలో ఉచితంగా 66 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణాంతరం ఉచితంగా కుట్టు మిషన్, సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారు
స్వయం ఉపాధి పొందవలసినదిగా ఆయన తెలిపారు.
ఏదైనా సమాచార నిమిత్తం ఫోన్ నెం. 08416-255866, 9849582036,9398193671 ద్వార సంప్రదించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణం టేకులబస్తీలోని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడిగా సజ్జ షఫీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కే.సదానందం, ప్రధాన కార్యదర్శులుగా మనోజ్ కుమార్ పాండే, ఎస్ కే.సుభాన్ పాష ,కోశాధికారిగా కే.నవీన్, ఉపాధ్యక్షులుగా ఐ.రమేష్,డి భాస్కర్ లు, సహాయ కార్యదర్శులుగా, శ్రావణ్ కుమార్, ప్రచార కమిటీ కార్యదర్శిగా జే.పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎం.భాస్కర్, ఎండి.లతీఫ్ ల నియామకం జరిగింది. ఎంపికైన కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా వారిని సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలిసి మెలసి పనిచేసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. క్లబ్ బలోపేతానికి కృషి చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తామని వారు పేర్కొన్నారు.

# బెల్లంపల్లి ఆదిలాబాద్ పాలిటెక్నీక్ కళాశాలలను అప్గ్రేడ్ చేయాలి

-మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పునరాలోచించాలి

-చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే,ఎంపీ లు

-ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రసాద్




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క పునరాలోచన చేసి బెల్లంపల్లి, ఆదిలాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం బెల్లంపల్లిలో మాట్లాడుతూ ఇటీవల ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన విద్యారంగ సంస్కరణలపై జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో 9 పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసి వేగవంతంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారన్నారు. అందులో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, ఆదిలాబాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయకపోవడం, వీటి ఊసే ఎత్తకపోవడం చూస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ జిల్లాపై ఎంతటి వివక్ష ఉందో అర్థమవుతుందని అన్నారు. ఆర్థికంగా, అభివృద్ధి పరంగా అభివృద్ధి చెందిన జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక, కర్షక, ఆదివాసి, గిరిజనుల నివాస క్షేత్రమైన ఆదిలాబాద్, బెల్లంపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలనూ అప్ గ్రేడ్ చేయకపోవడం ఈ జిల్లా ప్రజలపై ప్రభుత్వం చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని తెలిపారు. ఎన్నికల ముందు ఇంద్రవెల్లి సభ సాక్షిగా ఇప్పుడు గెలిచిన సీఎంరేవంత్ రెడ్డి, ఆదివాసి గిరిజనుల ఆడబిడ్డ, మంత్రి, విద్యా రంగ సంస్కరణల ఉప సంఘం సమీక్ష సబ్ కమిటీ సభ్యురాలు సీతక్క, మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎంపి లు ఈ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పిన మాటలు నీటి మీద మూటలుగా మారాయన్నారు. 1980లో ఆదిలాబాద్ లో,1993లో బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారని ఇక్కడ చదివి వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, ఎన్నికలు వచ్చినప్పుడల్లా అప్ గ్రేడ్ చేస్తామని చెప్పడం తప్ప వీరు చేసేది ఏమీ లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్న బెల్లంపల్లిని జిల్లా కాకుండా చేసారని,ఇక్కడ ప్రారంభించాల్సిన మెడికల్ కాలేజిని మధ్యలోనే ఆపేసారని,ఇంజనీరింగ్ కాలేజీలు, ఇతరాత్ర కాలేజీలు రాకుండా ఇక్కడి ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని, ఇక్కడి ప్రజల చిరకాలపు కోరికను నెరవేర్చకుండా, ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని, ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన ఎమ్మెల్యే , ఎంపీ, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారే తప్ప, చేసింది ఏమీ లేదని, ఇప్పటికైనా వీరు నోరు మెదపాలని, మొద్దు నిద్ర వీడి జిల్లాకు న్యాయం చేయాలని,మంత్రి పదవుల కోసం పావులు కదపటం మానేసి మంత్రివర్గంతో చర్చించి బెల్లంపల్లి, ఆదిలాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తరపున డిమాండ్ చేస్తున్నామని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో శేఖర్,నరేష్,శ్రావణ్,సతీష్,రమేష్,వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సి ఈ ఐ ఆర్ తో ఫోన్లో స్వాధీనం



**అక్షర విజేత సిద్దిపేట** ప్రణయ్ ,పవిత్ర అంజలి, జాన్ పాల్, స్వామి అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది.

# అక్రమ వెంచర్ హద్దు రాళ్ళను తొలగించిన టిపిఓ దేవరాజ్



**అక్షర విజేత సిద్దిపేట** కమిషనర్ మరియు సుడా వైస్ చైర్మన్ అశ్రిత్ కుమార్ ఆదేశాలమేరకు నేడు సిద్దిపేట్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్నటువంటి నాంచార్ పల్లి గ్రామపంచాయతీలో వేసినటువంటి అక్రమ వెంచర్ యొక్క హద్దురాళ్ళను దేవరాజ్ .టి పి ఓ. సిబ్బందితో తొలగించటం జరిగింది. మరియు పొన్నాల ఊర చెరువు పక్కన గల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో అక్రమ వెంచర్ లోని ప్రహరీ గోడను తొలగించటం జరిగింది. మరియు సిద్దిపేట పట్టణంలో, సుడా పరిధిలో బఫర్ జోన్ మరియు .ఎఫ్ టి ఎల్ లలో ఎలాంటి నిర్మాణాలు గానీ, వెంచర్లు గాని వేయకూడదని ఎవరైనా వేసినట్లైతే తప్పకుండా వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా సిద్దిపేట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహ యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని నిర్మించాలని మరియునిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు.

# మొట్లపల్లిలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమం



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్, కమిటీ సభ్యులు ఆళ్ల తిరుపతిరెడ్డి,ఆళ్ల జయపాల్ రెడ్డి, ఆళ్ల మాధవ రెడ్డి, చిలుకూరి మల్లారెడ్డి, చిలుకురి అమరేందర్ రెడ్డి, సామాల అన్నారెడ్డి, ఆళ్ల సంజీవరెడ్డి, ఆళ్ల రంజిత్ రెడ్డి. ఆళ్ల గోపాల్ రెడ్డి. ఆళ్ల చంద్ర రెడ్డి. దుర్గం సురేష్ గౌడ్, తాళ్లపల్లి గోదారి గౌడ్ గాజుల బిక్షపతి గౌడ్, డ్యాగ రమేష్, గన్నారపు యాదగిరి.మురహరి హరికృష్ణ. దేవేందర్, ఓర్సు రాజయ్య ఆధ్వర్యంలో మహా అన్నదాన, ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆ గణనాధుని ఆశీర్వాదంతో విఘ్నాలు తొలగి, ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.

# బుర్ర పెరమాండ్ల దేవస్థానం ను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత సిద్దిపేట** గురువారం రోజు వినాయక చవితి ఆరవ వ రోజు సందర్భంగా బొర్రా పెరుమాళ్ళ దేవాస్థానంని దర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పాల సాయిరాం,33 వ వార్డు కౌన్సిలర్ , 34 వ వార్డు కౌన్సిలర్ గుడాల శ్రీకాంత్.బొర్రా పెరుమల్ల గుడి కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.

సన్మానం అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చేర్మేన్ రాజనర్స్.ఈ కార్యక్రమంలో బర్ల మల్లికార్జున్, మార్క శ్రీనివాస్, కొత్వాల్ శ్రీనివాస్, గాదగోని సత్యం గౌడ్, పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ..

# గణిత విభాగంలో అధ్యాపకుడికి డాక్టరేట్



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఖమ్మం రూరల్ మండలం, ఎం. వెంకటయపాలెం చెందిన కందుల నరసింహారావు కాకతీయ విశ్వవిద్యాలయం పీహెచ్డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింహారావు పీహెచ్డీ పరిశోధనల థీసిస్ ను స్టడీ అఫ్ డిస్పర్సీవ్ బిహేవియర్ ఆఫ్ వేవ్స్ అండ్ వైబ్రేషన్స్ ఇన్ డిఫరెంట్ ఎలాస్టిక్ సాలిడ్స్ అనే అంశం పై సమర్పించారని తెలిపారు. వారు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె. సోమయ్య పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఈ సందర్బంగా నర్సింహారావు ను ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్ , అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.సుబ్రహ్మణ్యం, సహాయ ఆచార్యులు జి. వెంకయ్య, డి.వెంకటరమణ, బి .సేట్రం,బి. సురేంద్ర రెడ్డి మేఘమాల.జి.వరలక్ష్మి, వెంకన్న, లక్ష్మణ్, రవి బోధనేతర సిబ్బంది అభినందించారు.

# విద్యానగర్ లోగణేష్ నవరాత్రుల సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని విద్యానగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ లో నవత ట్రాన్స్పోర్ట్ పక్క సందులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం నాడు నిర్వహించిన సామూహిక కుంకుమ పూజలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు పాల్గొన్నారు. అన్ని విగ్నాలకు అధిపతి అయిన వినాయకుని పూజించడం వల్ల అన్ని శుభాలు జరుగుతాయి అన్నారు. సన్నిధిలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించడం అభినందనీయమన్నారు. గణపతి నిమర్జనం ను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో
డా? తన్నీరు శ్రీలత డా? తన్నీరు రామ్ ప్రసాద్
బేబి తన్నీరు షర్మిల పద్మిణి కూచిపుడి నృత్యకారిణి, డాక్టర్ శ్రీలత, నరేష్ రెడ్డి, పిశిక వీరయ్య, ముప్పారపు విద్యాసాగర్, కస్తూరి రమేష్, ముప్పారపు బాబూరావు, దాసరి రమేష్, బీరెల్లి శేషిరెడ్డి, అర్రూరి నరేష్, పిల్లుట్ల రవి, నారగాని శ్రీనివాస్, సామా నవీన్ రెడ్డి, బొబ్బ కుశలవ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక శోభయాత్ర నిర్వహించాలి



**అక్షర విజేత సిద్దిపేట** సర్కిల్ వారిగా ఎన్ని వినాయకులు ఉన్నాయి ఎప్పుడెప్పుడు నిమజ్జన కార్యక్రమము ఉన్నది,బందోబస్తు మరియు చెరువులు కుంటల వద్ద జరుగుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత ఏసీపీలను,ఇన్స్పెక్టర్లను సీఐలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి. వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి. ప్రతి చెరువు కుంటల వద్ద ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనం శోభయాత్ర రూట్ మ్యాప్ వెళ్లే రూటును ప్రతి అధికారి సందర్శించాలి.

వినాయక నిమజ్జనం జరిగే చెరువులను కుంటలను తప్పకుండా సందర్శించాలని సూచించారు. నిమజ్జనం జరిగే మూడు రోజులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి. ప్రజలెవరూ సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలి. వినాయక శోభయాత్రలో డీజే లను అనుమతించవద్దు, వినాయక మండపాల ఆర్గనైజర్లు మరియు కార్యవర్గ సభ్యులతో నిమజ్జన కార్యక్రమం గురించి మరియు నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరచాలని సూచించారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మజీద్ ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. 28 తారీకు -09 -నెల నాడు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున ఇప్పటికే ఐడెంటిఫై చేసిన కేసులలో కక్షిదారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై వెంటనే కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి మరియు దొంగతనాల కేసులలో అరెస్టు చేసిన నిందితులపై షీట్స్ ఓపెన్ చేయాలి. రోడ్డు ప్రమాదాల కేసులలో ఆన్లైన్ డాటా ను త్వరగా పూర్తి చేయాలి.

జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ అభయ యాప్/ మై ఆటో సేఫ్ గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి అభయ్ యాప్ త్వరగా స్టిక్కరింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిద్దిపేట గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లకు సూచించారు. ప్రతినెల యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలి. సీసీటీఎన్ఎస్ డాటా సెవెన్ ఇంటిగ్రేడ్ ఫామ్స్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేయాలని, ఉన్నతాధికారులు ఈ డాటాను అనుసరించి పోలీస్ స్టేషన్లకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కమలాకర్, ఇన్స్పెక్టర్లు / సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న గ్రామాలలో ప్రత్యేక పరిరక్షణ చర్యలు





**అక్షర విజేత మరిపెడ:-** భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో దెబ్బతిన్న గ్రామలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు దుబ్బ గడ్డ తండ, మోదుగు గడ్డ తండా, పి.నర్మదా, జడ్పీ సీఈఓ ,ములకలపల్లి వరలక్ష్మి జిల్లా వెల్ఫేర్ అధికారిని, ఉల్లేపల్లి మదన్ మోహన్ రాజు, డిఆర్డిఓ, సీతారాంతండా, బాలీని ధర్మారం, వెంకటేశ్వర్లు, డిసిఓ, రావిరాల జినుగు మరియన్న, ఉద్యానవన అధికారి, లను ప్రత్యేక అధికారులుగా నియమించారు వారు, వరదల రోజు నుండే స్థానిక తహసిల్దార్స్ , ఎంపీడీవోలు, సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, సానిటేషన్, చేపిస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు,త్రాగునీరు,ఆహారం,అందిస్తున్నారు, బాధితుల ఇంటింటి సర్వే నిర్వహించి నివేదికను సిద్ధం చేయడం, వారికి కావలసిన ఇతర వసతులు అన్ని కల్పిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు, జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం టెలి కాన్ఫరెన్స్, లు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తూ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు మనోధైర్యం అందిస్తున్నారు, వరదల కారణంగా కేసముద్రంలో ఆగిన వివిధ రాష్ట్రాలకు వెళ్ళవలసిన ట్రైన్స్ లలో ప్రయాణికులకు ఆహారం, పాలు, ఫుడ్, అందించి సురక్షితంగా వారి వారి స్వస్థలాలకు 60 బస్సుల ద్వారా తరలించారు,బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుంది.వరద బాధితులకు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఐటిసి, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్, డిఎస్ఆర్ , నిర్వాన్, ఎన్ఎస్ఎస్, కిసాన్ సేవా పరివార్, ఈనాడు గ్రూప్స్, ఆర్య వైశ్య సంఘం, ఎన్నారై లు, తదితర స్వచ్ఛంద సంస్థలు ఆర్గనైజేషన్ వరద బాధిత ప్రాంతాలలో నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, పంపిణీ చేస్తూ వారిని ఆదుకుంటున్నాయి.వరదల సమయంలో బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, అన్ని విభాగాలు కలిసి ఇప్పటికీ సహాయక చర్యలు, రోడ్ల మరమ్మత్తులు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి,వరద బాధితుల సహాయార్థం మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు ముందుకు రావాలని, ప్రత్యేక అధికారులు, సిబ్బంది, అందరూ అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ కోరారు.వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగుల ప్రమాద పై బాధిత సహాయార్థం జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 77 ఫోన్ కాల్స్ వచ్చాయి, వాటినీ సంబధిత అధికారులకు పంపి తక్షణ చర్యలు గైకొనడం జరిగింది.వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, పట్టాలు తదితర సర్టిఫికెట్లు కోల్పోయిన వారి వివరాలు సేకరించి, క్రొత్తవి జారీ చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.

# జై జై బొజ్జ గణపయ్య తాండూర్ పట్టణంలో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం





**అక్షర విజేత, తాండూరు:** తాండూర్ హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యం లో బుధవారం తాండూరు పట్టణం లో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. సాయంత్రం 6 గంటల నుంచి వినాయక నిమజ్జనానికి వినాయక విగ్రహాలను మండపాల నుంచి తరలించారు. భక్తుల కోలాటాలు భజనలు కేరింతల మధ్య వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. తాండూరు పట్టణానికి సమీపంలోని కొకట్ కగ్నా వాగులో నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి అక్కడికి తరలించారు. తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమాన్ని హిందూ ఉత్సవ సమితి పర్యవేక్షించింది. కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిలు , తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ,హిందూ ఉత్సవ సమితి నాయకులు నర్సింలు, కౌన్సిలర్లు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంధర్బ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందికి సహకరిస్తూ శాంతియుతంగా నిమర్జనాన్ని పూర్తి చేయాలని కోరారు. భారీ మొత్తంలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేసిన హిందూ ఉత్సవ సమితి, పోలీస్, మున్సిపల్ పలు శాఖల వారిని అభినందించారు. కాగా వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ లో రెవెన్యూ శాఖల అధికారులు సిబ్బంది నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# నూతన విద్యార్థుల కోసం కే.యు లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిన ఎఐఎస్ఎఫ్..



అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ సీపీజీఈటీ మొదటి దశ కౌన్సెలింగ్ ముగియడంతో విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో రిపోర్టింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అడ్మిషన్ ల కోసం నూతనంగా వచ్చే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడానికి కాకతీయ యూనివర్సిటీలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల నుండి కాకతీయ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఎ ఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్దకి వచ్చి వారి అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. ఎఐఎస్ఎఫ్ నాయకులు అడ్మీషన్ కోసం పాటించవలసిన ప్రక్రియ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎక్కడ ఎలా చేసుకోవాలి, వివిధ డిపార్ట్మెంట్ ల గురించి సమాచారం, హాస్టల్ వసతి తదితర అంశాలపై నూతన విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎంఎల్ఏ అరికేపూడి గాంధీ,దాడి అమానుషం

**-ఇళ్ళమీదికి వెళ్లి దాడులు చెయ్యడమే ఇందిరమ్మ రాజ్యమా..?**

**-రేవంత్ రెడ్డి రాష్ట్రం లో రౌడి రాజకీయానికి ఆజ్యం పోస్తున్నాడు..**



అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ ఒక ప్రజా ప్రతినిధి ఇంటిపై మరో ప్రజా ప్రజాప్రతినిధి దాడి చేయడం తో సమాజానికి ఎటువంటి సందేశం ఇవ్వదలుచుకున్నారు.శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీస్ లు అధికార పార్టీ ఆదేశాలతో ప్రేక్షక పాత్ర వహించడం స్పష్టంగా కనిపిస్తుంది. ఎమ్మెల్యే లకే రక్షణ లేకపోతే సమాన్యులకేం రక్షణ ఉంటుంది.హెూం శాఖ రేవంత్ రెడ్డి దగ్గర పెట్టుకొని తన మనసుకు నచ్చిన అరాచకాలు ఆడుతున్నాడు.ఒకవైపు హైదారా బాద్ లో పేదల ఇళ్లను కూల్చడం, స్వయంగా ఎమ్మెల్యే ల ఇళ్లపై మూక దాడులు చెయ్యడం దేనికి సంకేతం?రేవంత్ రెడ్డి కొత్త రాజకీయ సాంప్రదాయానికి తెర తీసుస్తున్నారు. మొన్నటివరకు బిఆర్ఎస్ కార్యకర్తల ఇళ్ళమీదికి వెళ్లి దాడులు చేశారు. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసారు.డీజీపీ తక్షణమే దాడిలో పాల్గొన్న ఎంఎల్ఏ పై, కాంగ్రెస్ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి.భవిష్యత్ లో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండాలంటే తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను.

# వైద్యుల నిర్లక్ష్యం తో చిన్నారి మృతి..

**-జిల్లాలో డాల్ఫిన్ హాస్పటల్ లో సంఘటన..**

**- తమకు న్యాయం కావాలంటూ తల్లిదండ్రుల ఆందోళన..**



అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ హన్మకొండ లోని డాల్ఫిన్ హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా 8 సంవత్సరాల సాయి శ్రీ గురువారం రోజున ఉదయం మృతి చెందినట్టు తెలిసింది..హన్మకొండ లోని డాల్ఫిన్ హాస్పిటల్ నందు ఈ నెల తొమ్మిదవ తేదీన జ్వరం వచ్చిందని అడ్మిట్ చేశారు,తల్లిదండ్రులు.అయితే.. 8 సంవత్సరాల పాప సాయి శ్రీకి డెంగ్యూ ఫీవర్ అని చెప్పి ట్రీట్మెంట్ చేశారు వైద్యులు. దీంతో ఒక రోజు ముందు పాప ఆరోగ్యం నిలకడగానే ఉంది ఎలాంటి భయం లేదు అని వైద్యులు హామీ ఇచ్చారు. దీంతో ఈరోజు ఉదయం తల్లిదండ్రులు వెళ్లి పాపను చూస్తే చనిపోయి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందారు. డాక్టర్లు పట్టించుకోలేదని అందు వల్లనే తమ పాప చనిపో యిందని హాస్పిటల్ ఎదుట పాప తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్పిటల్ ఎదుట పాప తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారు.

# సైబర్ మోసాల బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలి

**- ఫోన్ లో బ్యాంక్ వివరాలు అడిగితే సైబర్ మోసగాళ్లు అని గుర్తించండి.**

**- లోన్ యాప్ ల నుండి రుణాలు తీసుకోవద్దు.**

**- ఉచితాలు, బహుమతులు ఆశ చూపి ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి అంటారు.**

**- బ్యాంక్ అకౌంట్ అప్డేట్ చేయాలి ఆధార్, ఓటీపీ , పిన్ చెప్పండి అంటారు.**

**- హాస్పటల్ లో ఉన్నాను అత్యవసరంగా డబ్బు కావాలి అని మీ ఫ్రెండ్ ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ నుండి మీ ఫ్రెండ్ లాగా మెసేజ్ పెడతారు.**

**- తక్కువ ధరకు వాహనాలు ఉన్నాయి అని ఫోన్ కు సందేశాలు పంపుతారు.**

**-ఇవి అన్నీ సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఎత్తుగడలు అని గుర్తించండి. సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ మోసగాళ్లు అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల బ్యాంక్ ఖాతాలనుండి డబ్బును దొంగలించి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికతను సద్వినియోగం చేసుకొని, ప్రజల అవసరాలను ఎరగా వేసి సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ప్రజలు అజాగ్రత్తగా ఉండి అపరిచితులు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, పిన్ నంబర్, ఓటీపీ నంబర్స్, ఆధార్, పాన్ కార్డ్ నంబర్స్ తెలిపితే మోసపోతారు అని ఎస్పి గారు కోరారు. ప్రజల సెల్ ఫోన్లకు, మెయిల్ అకౌంట్లకు బ్లూ లింక్ మెసేజ్ లు పంపడం, అలాగే బహుమతులు వచ్చాయంటూ ప్రలోభ పెట్టడం, బ్యాంకులో వివరాలు తప్పుడుగా నమోదయాయని ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, ఇంట్లో వారికి లేదా స్నేహితులకు ఆరోగ్యం బాగాలేదు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తెలిసిన వాళ్ళ సోషల్ మీడియా అకౌంట్స్ నుండి మెసేజ్ పెట్టీ డబ్బులు కావాలని అడగడం, వాహనాలు, ఫర్నిచర్, ఆర్నమెంట్స్ లాంటివి మీకు బహుమతి వచ్చినవి అని చెప్పడం, ప్రాసెసింగ్ ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే మీకు బహుమతులు అందిస్తామంటూ ఫోన్ కాల్ ద్వారా నమ్మించడం, మీ అకౌంట్ కు మిస్టేక్ లో డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యాయి అని తెలపడం ఇలాంటివి అన్ని సైబర్ మోసగాళ్లు ఎత్తుగడలు అని ప్రజలు గ్రహించాలి. ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు వినియోగదారుల్ని నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కాజేస్తున్నారు అన్నారు.

సైబర్ మోసానికి గరై డబ్బు పోగొట్టుకుంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందిస్తే కేసు నమోదు చేసి మీ నగదును హెూల్డ్ చేసే అవకాశం ఉన్నది. సైబర్ మోసానికి గురైన ప్రతి ఒక్కరూ కచ్చితంగా పిర్యాదు చేయాలి. సైబర్ మోసాలను అరికట్టడానికి ప్రజల జాగ్రత్తలు చాలా ముఖ్యమైనవి.

సైబర్ మోసాల నివారణకు జిల్లాలో సైబర్ సెక్యూరిటీ సెల్ పటిష్టంగా పని చేస్తున్నది, సైబర్ మోసాల పట్ల సైబర్ వారియర్స్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాము. ప్రతి పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ పని చేస్తున్నారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి కార్యాచరణతో పని చేస్తున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, పోలీసు కలాజాత బృందం, సైబర్ సెక్యూరిటీ సెల్, స్థానిక పోలీసులు కళాశాలల్లో, కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నారు అని ఎస్పి అన్నారు.

- బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాము మీ అకౌంట్ కు ఆధార్ నంబర్, పాన్ నంబర్, ఇతర వివరాలు అనుసంధానం చేయాలి లేకుంటే ఖాతా బ్లాక్ అవుతుంది అని అంటే వారిని నమ్మి మీ వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు
- మీ ఫోన్స్ కు వచ్చే బ్లూ లింక్స్ ను అనుసరించి వ్యక్తిగత వివరాలు అంతర్జాలంలో నమోదు చేయవద్దు.
-అద్భుతమైన ఆఫర్స్ ఉన్నాయి, క్యాష్ బ్యాక్ వస్తుంది మీ అకౌంట్ వివరాలు పంపండి అని వచ్చే అంతర్జాల నీలి లింక్స్ నమ్మవద్దు మీ వివరాలు ఇవ్వవద్దు, ఇది చాలా ప్రమాదం.
- బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నాము అంటే అస్సలు నమ్మకండి, ఏ బ్యాంక్ ఉద్యోగి మీకు ఫోన్ చేయరు.
- ఆపదలో ఉన్నాము సహాయం చేయండి అంటూ మీ ఫ్రెండ్స్ లాగా నఖిలి సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా డబ్బులు అడుగుతారు ఎవ్వరికీ పంపవద్దు అన్నారు.
- లాస్ట్ డేట్ ఉన్నది సంక్షేమ పథకాలు ఇప్పిస్తాము, లోన్స్ ఇప్పిస్తాము అంటే నమ్మి డబ్బులు ఇతరుల అకౌంట్ లో వెయ్యకండి.
- మీ ఫోన్ కు వచ్చే ఓటీపీ నంబర్ ను ఇతరులకు చెప్పకండి.
- ఎటిఎం కార్డ్, క్రెడిట్ కార్డ్ పిన్ నంబర్స్, %ఎజజ% నంబర్స్ ఇతరులకు చెప్పకండి.
- తక్కువ ధరకు వాహనాలు అమ్ముతున్నాము అని అంతర్జాలంలో పెట్టె వాహనాలు చూడకుండా ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించకండి.
- డ్రాలో మీకు బహుమతి వచ్చినది అని సర్వీస్ ఛార్జిస్ అవుతాయి అంటే డబ్బులు చెల్లించకండి.
- నగదు చెల్లింపు నఖిలి యాప్స్ డౌన్లోడ్ చేయవద్దు.
- ఇంటర్నెట్ నందు కస్టమర్ కేర్ నంబర్స్ ను సంప్రదించి నగదు బదిలీలు చేయవద్దు.
- బ్యాంకులకు వరస సెలవులు వచ్చే ముందు రోజుల్లో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.
- విద్యార్థులు, యువత ఎక్కువగా సైబర్ మోసాల బారిన పడుతున్నారు.

# వాసవి వనితా క్లబ్ అధ్వర్యంలో ఖమ్మం వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు రావడంతో సర్వం కోల్పోయిన ఖమ్మం జిల్లా వాసులకు సూర్యాపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పసుపర్తి జ్యోతి తెలిపారు గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి ఇంటర్నేషనల్ కార్యాలయం నుండి ఖమ్మం నిత్యవసర సరుకుల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బియ్యము, నిత్యవసర సరుకులు, పిండి వంటలు,పండ్లు, బ్రెడ్లు, సబ్బులు, వాటర్ బాటిల్స్ 500 ప్యాకెట్ల పులిహెూర ప్యాకెట్లు,చీరలు, దుప్పట్లు, టవల్స్, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పలకలు, ప్యాడ్లు పంపిణీ చేయడం కొరకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. అడగగానే సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల లక్ష్మి, ఐపిసి గుండా ఉపేందర్ గుడుగుంట్ల విద్యాసాగర్ ఆర్ సి గుండా సుధా మాధురి, మిట్టపల్లి రమేష్ యూత్ క్లబ్ అధ్యక్షులు మాడుగుల మణికంత, వనిత క్లబ్



ఫాస్ట్ ప్రెసిడెంట్ తెల్లాకుల శ్రీదేవి జెడ్ సి పసుపర్తి కృష్ణమూర్తి తేలుకుంట్ల వెంకన్న ఫాస్ట్ ప్రెసిడెంట్ చల్లా భారతి వాసవి వనిత గ్రూప్ సభ్యులు మేకప్ పద్మజ, నీలా ఉమా రాణి పాలవరపు భవాని, పొదుగంటి లీల సెక్రటరీ విజయ ట్రేజరర్ నల్లపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

# గుండెపోటుతో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు అకాల మరణం



**-హాజరైన హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య**

అక్షరవిజేత ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు అయిన వేముల రవీందర్ సూరారం గ్రామ వాస్తవ్యులు మంచి మనసున్న వ్యక్తి ఎప్పటికీ ప్రజలతో మమేకమై ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నాను అనే ధైర్యాన్నిస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పద్మశాలీల ఉన్నతి గురించి అభివృద్ధి గురించి నిరంతరం పాటు పడేవాడు గురువారం రోజున ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణం చెందడం వలన వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు,ఈ వార్త తెలియగానే జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య ప్రధాన కార్యదర్శి పాసికంటి రాజేంద్రప్రసాద్ వెంటనే సూరారం గ్రామానికి చేరుకుని రవీందర్ మృతదేహానికి పూలమాలను అర్పించి ప్రగాఢ సానుభూతిని, తెలిపారు, వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు, జిల్లా మండలం నాయకులు హనుమకొండ జిల్లా కార్యదర్శి వేముల సమ్మయ్య , హనుమకొండ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గుండేటి సతీష్, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**-కీర్తి, ప్రతిష్టలకు భంగం వాటిల్లేల వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వరంగల్ బిజెపి నాయకులు**



**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తా లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారు. రిజర్వేషన్ల రద్దుకు తెరలేపోతున్నారని, భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్ సమావేశం అవడం దుర్మార్గంమని, అప్పుడు నెహ్రూ తర్వాత ఇందిరా ఇప్పుడు రాహుల్ ఎస్సీ ఎస్టీ బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తాను తన పార్టీ సిద్ధమని మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా ప్రకటించిన రాహుల్ గాంధీ అని గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో రాహు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను గాయపరిచాయని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయటపడిందని అన్నారు బిజెపి ఉన్నంతవరకు రిజర్వేషన్లను రద్దు చేయడం గాని దేశభద్రతతో ఎవరైనా చిలగాటమాడటాన్ని అనుమతించదని అన్నారు. రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు. ఇలా హక్కుల కోసం రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కౌన్సిలర్ లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కళ్యాణ మండపం సమీపంలో 31వ వార్డు లో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణపతి నవరాత్రుల మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం దాత బోగ హరీష్,సుమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విఘ్నాలు తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వరకాల ఓంకార్, పవన్ చారి, చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, బిక్షం నాయక్, బ్రహ్మాండ్లపల్లి సంతోష్, వెంకట్రావు, అహ్మద్ పాషా, వెంకన్న, విష్ణు, అదిల్, భార్గవ్, శ్రీనివాస్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి ముసి నది వద్ద గణేష్ విగ్రహాల నిమగ్నానికి ఏర్పాట్లు చేపిస్తున్న మండల తసీల్దార్ సైదులు గౌడ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** నేరేడుచర్ల మున్సిపాలిటీ మండలంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని మున్సిపాలిటీలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి వారం రోజులు పది రోజులు పూజలు పురస్కరించుకొని వినాయకుని మండపాల దగ్గర నుంచి గణేష్ నిమగ్నానికి చిల్లేపల్లి ముసి నది దగ్గరకి వచ్చి గణేష్ నిమగ్నాల నిమగ్నం చేయడం కోసం చిల్లేపల్లి ముసి నది వంతెన దగ్గర గణేష్ నిమజ్జాల కోసం మూసి నది పక్కన ఉన్న రోడ్డును మరమ్మతులు చేపిస్తున్న నేరేడుచర్ల మండల తాసిల్దార్ సైదులు గౌడ్ మూసీ నది వైపు గణేష్ నిమగ్నాల కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేయుట జెసిబి సాయంతో రోడ్డు బాగు చేయించడం కంప చెట్లు తీపియ్యటం రాత్రిపూట లైటింగ్ పెట్టించటం గణేష్ నిమగ్నాల కోసం సపరేట్ టీం ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది సహకారంతోటి గణేష్ నిమగ్నం కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు గౌడ్ నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కమిషనర్ బచ్చలకూరి ప్రకాష్ అశోక్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీంద్ర నాయక్ విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్ ఎంపీడీవో రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కల పంపిణీ కార్యక్రమం



**-మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నేరేడుచర్ల మున్సిపాలిటీ లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 8 వవార్డు 11 వ వార్డు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది మానవుని మనుగడకు చెట్లు ఎంతో ఆధారపడతాయని మొక్కల సంరక్షణ వాటిని కాపాడడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతగా ఉండాలని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచుకొనటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యవంతమైనటువంటి జీవితాన్ని గడపగలమని వారు అన్నారు ప్రతి ఇంటిలో రోడ్డు వెంబడి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యం పర్యావరణ పరిరక్షణ ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది అని వారుఅన్నారు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి క ఎస్.కె నజీర్ శివలక్ష్మి సైదులు ఎస్కే జానీ శ్రీను కొదమగుండ్ల నగేష్ రాంబాబు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడినటువంటి జూదరులకు కౌన్సిలింగ్



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో వివిధ సందర్భాలలో (మూడుముక్కలు) పేకాట ఆడి కేసులు నమోదైనటువంటి 10 మందికి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ చేసి, ముందస్తు చర్యగా మందమర్రి ఎం ఆర్ ఓ ముందు హాజరు పరిచి బైండోవర్ చేసినట్టుగా రామకృష్ణాపూర్ యస్.ఐ. రాజశేఖర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఏ ఎస్ ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి పాల్గొన్నారు.

# 9వ వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సంకినేని వెంకటేశ్వరరావు





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని 9 వ వార్డులో బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండగాని జానీ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వార్డు ఇన్చార్జి అనుములపూరి రామకృష్ణ మహిళా నాయకురాలు ఎడ్ల సోమమ్మ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా అధికార ప్రతినిధి వలస మల్సూర్ గౌడ్, పట్టణ నాయకులు తంతేనపల్లి మహేష్, గుండగాని సతీష్, బూర సాయి మరియు సైలెంట్ యూత్ మెంబెర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పౌర సరఫరాల అధికారి గోదాము ల తనిఖీ



**అక్షరవిజేత,మామడ :** నిర్మల్ జిల్లా పౌరసరరాలశాఖ అధికారి కిరణ్ కుమార్ లక్ష్మణచందా మండలం లోని బోరెగావ్ గ్రామ సమీపంలోని గిడ్డంగుల సంస్థ కార్యాలయాన్ని ఆకస్మికంగా గా సందర్శించి సరుకు నిల్వ సామర్థ్యం మరియు నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా రాయదారి,మామడ,న్యూ సాంగ్వి రైస్ మిల్లులను తనిఖీ చేశారు.ఆయన వెంట మేనేజర్ శివరామకృష్ణ , నాయబ్ తహశీల్దార్ కార్తీక్ రెడ్డి మరియు సాంకేతిక సహాయకులు తదితరులు వున్నారు.

## పవన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



అక్షరవిజేత,విజేత:గాంధారి పవన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వచించారు. తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవులు సొసైటీ చైర్మన్ సాయికుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు పరమేష్ మాజీ ఎంపీటీసీ జమ్మిగడ్డ శ్రీనివావస్ తదితరులను పవన్ యూత్ తరఫున శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నందు, దత్తు,ప్రతాప్ , రామ్మోహన్ , చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మాట్లాడుతూ పరిస్థితులు అనుకూలిస్తే రిజర్వేషన్లు తీసేస్తాము అని అమెరికాలోని ప్రెస్ క్లబ్ లో ఇంటర్వ్యూ ఇస్తూ మాట్లాడిన మాటలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది 46 సంవత్సరాల యువనేత అయిన రాహుల్ గాంధీ అమెరికాలోని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతదేశంలో పరిస్థితులు అనుకూలిస్తే రిజర్వేషన్లు తీసేస్తాను అనటం అత్యంత బాధాకరం నరేంద్ర మోడీ చేతిలో మూడుసార్లు చావు దెబ్బ తిన్న కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో అధికారంలోకి రావడం నరేంద్ర మోడీ ఉన్నంతవరకు హిందువులు ముస్లింలు ఐక్యంగా ఉన్నంతవరకు కష్టం అని భావించి విదేశాలకు వెళ్లి అక్కడ మీడియా ముందల భారతదేశంలో మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చుపెట్టి చైనా పాకిస్తాన్ తో చేతులు కలిపి ఈ భారతదేశాన్ని నాశనం చేయాలని ఉద్దేశంతోనే ఈరోజు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తున్నారు అని మాట్లాడడం జరిగింది. ఈ భారతదేశంలో బిజెపి పార్టీ మరియు నరేంద్ర మోడీ అధికారంలో ఉన్నంతవరకు ఇలాంటి రాహుల్ గాంధీలు కాంగ్రెస్ పార్టీ లు 100 మంది వచ్చిన భారతదేశాన్ని నాశనం చేయలేదని మాట్లాడడం జరిగింది.... ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్ లోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ కిషన్ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఆబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర , జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ ,జిల్లా అధికార ప్రతినిధి పల్సా మల్సూర్ గౌడ్, పత్తిపాటి విజయ్, జిల్లా కార్యదర్శులు సలిగంటి శ్రీనివాస్, వీరబాబు జిల్లా నాయకులు ఆకారపు పరిపూర్ణ చారి గోగుల రమేష్ మంగిత్య నాయక్ పట్టణ ఉపాధ్యక్షుడు కందుల రమేష్ పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి సలీం గవాన్ పాషా శ్రీను, పని తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



అక్షర విజేత మరిపెడ:- ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆఖరు పరివాహ ప్రాంతమైన సీతారాం తండా వరద ఉధృతికి లోను కావడంతో ఇంటిలో ఉన్న వస్తువులన్నీ పోగొట్టుకొని నిరాశ్రయులైన వారికి సుమారు 60 వేల విలువైన నిత్యవసరాలను వారి కుమారుడు కీర్తిశేషులు డాక్టర్ మనోకృష్ణ జయంతిని పురస్కరించుకొని వారికి అందజేసినట్లు గుండెపుడి యల్.యఫ్.యల్ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ నామా - శోభ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాశ్రయులైన వారికి నిత్యావసర సరుకులుఅందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు డాక్టర్ మనోజ్,రెడ్డి,పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దోమల.లింగయ్య,ఇస్లావత్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమర్జనం శాంతి యుతంగా జరుపుకోవాలి

### -తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి గణపతి నిమర్జనం శాంతియుతంగా జరుపుకోవాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్ గురువారం నిర్వహించిన గణేష్ నవరాత్రుల నిర్వాహన కమిటీ సభ్యులతో తొర్రూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలకు డీజే, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించకూడదని అన్నారు.అదే విధంగా ఏలాంటి గొడవలు,కొట్టుకోవడం,మేము అంటే మేము అనే విధంగా చేయకుండా, శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణపతి నిమర్జనం అందరూ ఒకేసారి 16వ తారీఖున నిమర్జనం చేయాలని రేప్,ఎల్లుండి అని చెప్పకుండా అందరూ ఒకే రోజు వేయాలని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, సిగరెట్స్, మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు.

## నిలిచిపోయిన మీసేవ సర్వీసులు నిరాశతో రైతులు విద్యార్థులు




అక్షర విజేత మోమిన్ పేట్ ప్రతినిధి మోమిన్ పేట మండల పరిధిలోని మీసేవ కేంద్రాలలో మూడు రోజులుగా సాంకేతిక సమస్యల కారణంగా రెవెన్యూ సర్వీసులు మరియు ధరణికి సంబంధించిన సర్వీసులను నిలిచిపోవడంతో మండల పరిధిలోని రైతులు విద్యార్థులు మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ నిరాశతో వెన్ను తిరుగుతున్నారు ఈ సమస్య ఎప్పుడు తీరుతుందోనని ఆఫీసుల చుట్టూ తిరిగి పని కాకపోవడంతో రైతులు మరియు విద్యార్థులు కుల ధ్రువీకరణ మరియు ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తు చేసుకొని ఈ యొక్క సాంకేతిక సమస్యల వలన సర్వీసులు నిలిచిపోవడంతో వారు నిరాశతో ఆఫీసుల చుట్టూ తిరిగి ఈ యొక్క సాంకేతిక సమస్య ఎప్పుడు తీరుతుందో అని నిరాశతో వెళుతున్నారు

## ప్రైవేటు, అధ్యాపకులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### -టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్,

### -టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిపి టిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. టిపి టిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులను తెలంగాణ ప్రైవేట్ ఆధ్వర్యంలో జె. నరసింహరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశాబ్ద కాలం పైగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈకార్యమానికి
ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.
ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు, భీమా, ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్., గ్రాట్యుటీ వంటి సదుపాయాలు కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని సూచించారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల పేద కుటుంబాల నేపథ్యాన్ని గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు, వంటి పథకాల్లో సముచితమొన స్థానం ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా అన్ని హక్కులు అందడం సులభమని చెప్పారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంవెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎల్.ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నర్సింహరావు, రాష్ట్ర నాయకులువిజయ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం, రాంబాబు, ఉయ్యాల నర్సయ్య, దోసపాటి వీరయ్య, నాగమణి, శ్రీనివాస్,సోమరాజు, సైదిబాబు, ,దుర్వాసు,డాక్టర్ పృథ్వీరాజ్, ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: విద్యుత్ మీటర్లు లేని వారు కేవలం 938 రూపాయలు చెల్లించి కొత్త విద్యుత్ మీటర్ లకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఈ శ్రావణ్ కుమార్, డీఈ రాజన్న లు తెలిపారు. గురువారం బెల్లంపల్లి మండలం బుధకాలన్ గ్రామంలో విద్యుత్ మీటర్ లేని పలు గృహలను గుర్తించి కొత్త విద్యుత్ మీటర్లు అమర్చడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డ్ కలిగి విద్యుత్ మీటర్ లేని వారు తక్కువ ధరకు అందిస్తున్న మీటర్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ఏఈ రామ్ మనోహర్, సబ్ ఇంజినీర్ రాజు, ఏఈ శ్రీనివాస్, లైన్ ఇంచార్జి నర్సయ్య ,లైన్ మెన్ పాషా, ఏఎల్ఎం సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఆవురాగాని మొండి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ లడ్డూలకు వేలం పాటలో పోటా పోటీలు



**అక్షర విజేత తాండూరు:** తాండూరు పట్టణంలో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమం చేపట్టడంతో భక్తులు పలు మండపాల్లోని వినాయకుని ప్రసాదమైన లడ్డులను వేలం పాట ద్వారా పొందటానికి భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు.

తాండూర్ పట్టణం పటేల్ భగీచ గణేష్ లడ్డూను వేలం పాటలో రూ. 4,11,111/- (నాలుగు లక్షల పదకొండు వేల నూట పదకొండు రూపాయలకు) మంచాల భాను రేఖ , అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు వేలంపాటలో సొంతం చేసుకున్నారు.

పట్టణంలోని కన్యాపాఠశాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద లడ్డూ రూ. 3లక్షల 61 వేలు పలికింది. పట్టణానికి చెందిన బంటారం అభిలాష్ అధిక ధరను పాడి లడ్డూను దక్కించుకున్నారు.

పాత తాండూర్ చింతామణి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లడ్డు రూ. 2,51,000 వేలు పలికింది. పట్టణానికి యువ నాయకులు సామాజిక సేవకుడు రొంపల్లి సంతోష్ కుమార్ అధిక ధరను పాడి లడ్డూను దక్కించుకున్నారు.

పట్టణంలోని బాలాజీ మందిర్లో మార్వాడి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద పూజలందుకున్న లడ్డూ రికార్డులో స్థాయిలో వేలం పలికింది. మార్వాడీ బజార్ కు చెందిన నందకిషోర్ పర్తాని కుటుంబ సభ్యులు రూ. 1 లక్ష 91 వేలకు కైవసం చేసుకున్నారు.

పట్టణంలోని వినాయక చౌరస్తాలోని ప్రధాన వినాయకుని వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో వస్త్రశ్రీ ట్రెండ్స్ వ్యాపారులు పునీత్ కుమార్, విద్యా సాగర్ లు లడ్డూలు సొంతం చేసుకున్నారు.

# మండల తహాశీల్దార్ కమలాద్రి చారిని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు!!



**అక్షర విజేత ,శివంపేట.** శివ్వంపేట మండల నూతన తహశీల్దార్ కమలాద్రిని శివ్వంపేట మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీత్ ఆధ్వర్యంలో శివ్వంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తహసిల్దార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవింద్ చారి ,ఉపాధ్యక్షులు బి నర్సింలు గౌడ్, కార్యదర్శి రాజిపేట నాగేష్ ,కొండ సంపత్ చారి ,ఎస్ వెంకటేశం ,కోశాధికారి షబ్బీర్ , ఆనంద్, డి సంతోష్ ,కే సత్యనారాయణ గౌడ్ , గణేష్ చారి, ఎండి ఖదీర్ ,బాలు నాయక్ , పి పద్మాచారి ,సందీప్ గుప్త,రాజిపేట శ్రీకాంత్ ,ప్రవీణ్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**-పాఠశాల అవరణలో అధికారులతో కలిసి చెట్లు నాటారు**

**-పిల్లలతో పాఠాలు చదివించి ఇంగ్లీష్ బాగా నేర్చుకోవాలని సూచన**

**-దంపింగ్ యార్డు గురించి కలెక్టర్ తొ చర్చించిన గ్రామస్తులు**

**-అభివృద్ధి కార్యక్రమాలు చేయండి కానీ డంపింగ్ యార్డ్ పెట్టోద్దని గ్రామస్తుల మొర**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, గుండ్లమాచునూర్ గ్రామంలో గల తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ ను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలా పరిసర ప్రాంతాలు కలియతిరుతూ ప్రిన్సిపాల్ తో పాఠశాల లోని వసతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవరణలో చెట్లు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వద్దకు వెళ్లి పాఠ్యాంశాలు చదివించి ఇంగ్లీష్ టీచర్ కి పలు సూచనలు చేశారు. విద్యార్థులను ఒక్కొక్కరిగా బోర్డు వద్దకు పిలిచి చదివించాలని ఇంగ్లీష్ టీచర్ కి సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో, సిబ్బందితో ఫోటోలు దిగారు. అనంతరం హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్ విన్నపం మేరకు పక్కన ఉన్న డంపు యార్డ్ కి కేటాయించవలసిన స్థలాన్ని పరిశీలించారు. డంప్ యార్డ్ వద్దకు కలెక్టర్ వెళ్లగానే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గ్రామంలో దంపూయార్డ్ పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న పరిశ్రమల మూలంగానే గ్రామంలోని యువకులకు పిల్లలను ఎవరు ఇవ్వడంలేదని, వృద్ధులకు శ్వాసకోశ వ్యాధులు, అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు కలెక్టర్ కు తెలుపారు. కలెక్టర్ గ్రామస్తులు చెప్పిన విషయాన్ని పరిగణలోకి తీసుకుంటామని హామి ఇచ్చారు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్ క్రాంతి కి పలు విన్నపాలు చేశారు. తమ గ్రామంలో ఒక పాఠశాల కట్టండి, ఒక ఆసుపత్రి కట్టండి, ఒక కళాశాల కట్టండి, అభివృద్ధి కార్యక్రమాలు ఏమైనా చేయండి కానీ డంపింగ్ యార్డ్ మాత్రం తమ గ్రామంలో వద్దని పదేపదే తెగేసి చెప్పారు. వెంటనే కలెక్టర్ గ్రామస్తులకు మీరు చెప్పిన విషయాలను తాను పరిగణలోనికి తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్, ఎంపీడీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు మహిళల లలిత పారాయణం



**అక్షర విజేత మందమర్రి** పట్టణంలోని వినాయక మండపాలలో మరియు ఇంటి వద్ద మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి వేడుకలను, లలితా పారాయణం ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ లలిత పారాయణం నిర్వహించడం వల్ల అమ్మవారి అనుగ్రహ శక్తి కలుగుతుందని పేర్కొన్నారు ప్రతి మహిళ తప్పకుండా లలిత పారాయణం ప్రతి రోజు చేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో బైకు అదుపుతప్పి యువకుడు మృతి



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని సికింద్రా పూర్ గ్రామ పరిధిలోని పిట్టల వాడకు చెందిన పిట్టల అజయ్ ,తండ్రి నర్సింలు. సికింద్రా పుర్ నుండి నర్సాపూర్ కు బయలుదేరారు. అజయ్ అతివేగంతో బైక్ అదుపుతప్పి పెద్ద గొట్టుముక్కల గ్రామ శివారులోని బ్రిడ్జి వద్ద బైకు అదుపుతప్పి చెట్టుకు గుద్దుకొని పంట పొలంలో పడి చనిపోయారు అని అజయ్ భార్య పిట్టల శ్యామల శివంపేట మండల ఎస్సై మైపాల్ రెడ్డికి దరఖాస్తు ఇచ్చారు. ఎస్సై మహిపాల్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి రెండవ పట్టణ పోలీస్ లు సీసీ కెమెరాల ఉపయోగం అవసరంపై ఇటీవల అవగాహన కలిపించిన నేపథ్యంలో పట్టణంలోని బైక్ షో రూమ్ ల యజమానుల సహకారంతో ఆరు సీసీ కెమెరాలను కాల్ టెక్స్ బ్రిడ్జ్ పై గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బైక్ షో రూమ్ ల యజమానులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన బైక్ షో రూమ్ ల యజమానులకు అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయన్నారు. సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందన్నారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు లేని కాలనీలు వాటి ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరా ల ఏర్పాటు కు కృషి చేసిన సీఐ అఫ్జలుద్దీన్ , ఎస్ఐ మహేందర్ లని ఏసీపీ అభినందించారు.

# కుక్కునూరు పల్లి లో కార్గో సేవలు



**అక్షర విజేత కొండపాక** కుక్కునూరు పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆర్టీసీ కార్గో కేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో కేంద్రాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్గో సేవల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు

# క్రీడాకారుల ఎంపిక

**అక్షర విజేత కొండపాక** తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు కుకునూరు పల్లి జెడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అండర్ 15 బాలుర క్రీడాకారుల ఎంపికలు అట్టహాసంగా జరిగినవి మెదక్ సంగారెడ్డి సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచి దాదాపు 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14 నుంచి 15 వరకు హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారు అని సిద్దిపేట హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ తెలిపారు.



# ఈ మురికి నీళ్లే తండావాసులకు త్రాగు నీళ్లు



- రైస్ మిల్ నుండి వస్తున్న వేస్ట్ వాటర్
- డ్రైనేజీ ద్వారా బోరులోకి వెళ్తున్న మురికి వాటర్
- దురద,దగ్గు,తలనొప్పి, కీళ్ళ నొప్పులతో బాధపడుతున్న తండావాసులు
- పట్టించుకుని అధికారులు
- న్యాయం చేయాలంటూ ప్రజల డిమాండ్





**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా శివారులో గల రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైస్ మిల్లుల నుంచి వ్యర్థ రసాయనాలను రోడ్ల మీదకు వదులుతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వ్యర్థ రసాయనాలతో తాగునీరు కలుషితమై అనారోగ్యం పాలవుతోన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైస్ మిల్లుల నిర్వాహకులు మిల్లు నుంచి వెలువడే వ్యర్థ రసాయనాలను స్థానిక డ్రైనేజీ లోకి వదులుతున్నారని గ్రామస్తులు మండిపడ్డారు.నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు.మిల్లుల నుండి వస్తున్న బూడిదతో ఇండ్లల్లోకి వచ్చేసి బురద వచ్చి రోగాల బారిన పడుతున్నామన్నారు.రైస్ మిల్లు నిర్వాహకులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వ్యర్థాలను విడుదల చేస్తుండటంతో అవి పెద్దఎత్తున పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. కాగా యాజమాన్యానికి ఈవిషయమై పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.వ్యర్థాలు బయటకు రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినా పెడచెవిన పెడుతున్నారని,తీవ్ర దుర్గంధంతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరుతున్నారు.

## మూడు నెలల క్రితమే ఐదు లక్షల బిల్లు కుక్కల కోసం చూపెట్టారు
## వార్డు సమస్యలపై కమిషనర్ ఏఈ ని ప్రశ్నించిన కౌన్సిలర్ తిరుమల సదానందం



**అక్షర విజేత నర్సంపేట** అందులో భాగంగా నిన్న ఒకటో వార్డులో పిచ్చికుక్కలు మరియు పందుల వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం తెలియచేయగా అన్ని పేపర్లలో ప్రచురించడం జరిగింది.. ప్రకటనలు రావడం మనందరికీ తెలిసిందే అత్యవసర సమావేశంలో భాగంగా కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గారు మాట్లాడుతూ మూడు నెలల క్రితమే పిచ్చికుక్కలను పట్టినాం అని 5 లక్షల రూపాయలు బిల్లులు పెట్టుకున్నారు.. మరి మా 1వ వార్డులో ఇప్పటివరకు ఒక పిచ్చికుక్కను పట్టిన ధకాలలేదు .. పిచ్చి కుక్కలుస్వైర విహారం చేస్తున్నాయి.. బిల్లులైతే లక్షల్లో పెట్టుకుంటున్నారు...పెట్టుకున్నారు మా 1వ వార్డు ప్రజలకు కుక్కల బెడద నుండి విముక్తి ఎట్లా అని కమిషనర్ ఏఈ ని ప్రశ్నించాను

కమిషనర్ ఏ ఈ బదిలిస్తూ.. 2,3 రోజుల్లోనే ఆ పిచ్చికుక్కల ను తరలిస్తామని తెలియజేయడం జరిగింది..

అదేవిధంగా ఈరోజు కౌన్సిలర్ కు ఎలాంటి సమాచారం లేకుండానే.. కౌన్సిలర్ అందరి సమక్షంలో రూపొందించాల్సిన టేబుల్ ఎజెండా లేకుండా.. మీకు నచ్చినట్టుగా మీరు ఎజెండా రూపొందించుకొని ..మాకు ఎజెండా ఎలా పంపుతారు అని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కమిషనర్ గారిని ప్రశ్నించడం జరిగింది...

అందులో భాగంగా వినాయక నిమజ్జన కార్యక్రమం ఉంది కనుక ఆ ఒక్కదైవ కార్యక్రమాన్ని మాత్రమే ఆమోదం తెలపడం జరిగింది..

బతుకమ్మ , దసరా ఉత్సవాలు ఇంకా 20 రోజుల సమయం ఉన్నందున మరల ఒకసారి సమావేశం పెట్టాలని కమిషనర్ కి కౌన్సిలర్లు తెలపడం జరిగింది..

గతంలోనే దసరా, బతుకమ్మ ఉత్సవాలకు 16 లక్షలు కేటాయించడం జరిగింది..కానీ ఏర్పాట్లు మాత్రం శూన్యం..
16 లక్షల రూపాయలు కేటాయించిన దసరా %డ% బతుకమ్మ పండుగ కార్యక్రమాలకు మహిళ అక్కచెల్లెళ్లు ఒక చిన్న వర్షానికి బురద మయమై రోడ్లతో తీవ్ర ఇబ్బందులకు గురైనారు.

కావున ఇలాంటివి జరగకుండా చూడాలని..మరొకసారి బతుకమ్మ%డ% దసరా ఉత్సవాలు ఏర్పాటు కోసమై కౌన్సిలర్ అందరితో సమావేశం నిర్వహించాలని కమిషనర్ ఏఈని కోరమని కౌన్సిలర్ తిరుమల సదానందం తెలిపారు.

# ఘనంగా గణేష్ నిమర్జనం



**అక్షరవిజేత, మోమిన్ పెట్ :** మోమిన్ పెట్ మండలు దుర్గం చెరువు గ్రామస్తులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత 6రోజులపాటు ప్రశాంతంగా భక్తి పర్వశాలతో వినాయక పూజలు చేసిన భక్తులు ఆరు రోజుల అనంతరము ప్రత్యేక ఊరేగింపుతో డప్పు వాయిదాలతో భజనలతో దుర్గం చెరువులో గణేష్ నిమర్జనం జరుపుకున్నారు ఈ కార్యక్రమాని అంబేద్కర్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు పెద్దలు చిన్నలు మహిళలు పిల్లలు ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లడం జరుగుతుంది దుర్గం చెరువు గణేష్ నిమర్జన ఎంత సంతోషంగా జరిపారు కులమత బేధాలు లేకుండా ఐకమత్యంతో కలిసి డప్పులు వాయిదాలతో ఊరేగింపుగా బయలుదేరి చెరువులో వేయడం జరిగింది వినాయకుని లడ్డును కైవసం చేసుకున మోత్కుపల్లి ప్రభు అక్షరాలలో 80.100 రూపాయలకు కైవసం చేసుకున్నారు రెండో లడ్డు కైవసం చేసుకున్న ఏరా నాగు నవీన్ అక్షరాలు 25వేల రూపాయలకు తగ్గించుకున్నాడు ఊరు సమక్షంలో తీసుకోవడం జరిగింది.

# వినాయకుని నిమజ్జనం



**అక్షర విజేత, రాయికల్:** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజున రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో హనుమాన్ వాడలోని మహిళలు, పిల్లలు కలిసి ప్రతిష్టించుకున్న 5 వ రోజున వినాయక స్వామిని నిమజ్జనం చేయుటకు ట్రాక్టర్ పైన ఊరేగింపు గా తీసుకవెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో మహిళల కోలాటం, పిల్లల నృత్యాలు, గణపతి బొప్పా మోరియా, గణపతి బోప్పా మోరియా అంటూ భక్తి శ్రద్ధలతో భజన చేస్తూ, గ్రామస్తులకు భక్తులకు నిర్వహకులు భక్తులకు గ్రామ ప్రజలకు పులిహోర ప్రసాద వితరణ చేశారు.పిల్లలకేరింతలు ఆటపాటలతో

# పాలిటెక్నిక్ వసతి గృహానికి సన్న బియ్యం అందజేయించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేటమండల కేంద్రంలోని గోమారం గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలుర వసతి గృహంలో బియ్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఐదు క్వింటాళ్ల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, కుంట లక్ష్మణ్, గడ్డం ముత్యంరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం







**అక్షర విజేత రాయికల్** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీధిలో యువసేన యూత్ ఆధ్వర్యంలో గురువారం రోజున విఘ్నేశ్వరస్వామి వారికి ప్రత్యేక అర్చనలు, మహిళా భక్తులచే కుంకుమ పూజలు జరిపించారు.అనంతరం యువసేన యూత్ సభ్యులు నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి అన్న ప్రసాద వితరణ (అన్నదాన) కార్యక్రమంలో భక్తులు, యువజన సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు మోర కార్తీక్, మోరశశాంక్ ,మోర హర్షిత్ ముల్క నిఖిల్ ,మోర శ్రీనాథ్, గన్నవరం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# గణపతి నిమర్జనం శాంతి యుతంగా జరుపుకోవాలి

**-తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి గణపతి నిమర్జనం శాంతియుతంగా జరుపుకోవాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్ గురువారం నిర్వహించిన గణేష్ నవరాత్రుల నిర్వాహన కమిటీ సభ్యులతో తొర్రూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలకు డీజే, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించకూడదని అన్నారు.అదే విధంగా ఏలాంటి గొడవలు,కొట్టుకోవడం,మేము అంటే మేము అనే విధంగా చేయకుండా, శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణపతి నిమర్జనం అందరూ ఒకేసారి 16వ తారీఖున నిమర్జనం చేయాలని రేప్,ఎల్లుండి అని చెప్పకుండా అందరూ ఒకే రోజు వేయాలని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, సిగరెట్స్, మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్ ఐ కే.జగదీష్, దంతాలపల్లి ఎస్ ఐ పిల్లల రాజు, నెల్లికుదురు ఎస్ ఐ రమేష్, పెద్దవంగర ఎస్ ఐ క్రాంతి కిరణ్, నరసింహుల పేట ఎస్ ఐ సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు ఆదేశాలను బేకథరు చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయుడు

**-ఉపాధ్యాయుడు లేక పాఠశాల ఆవరణలో క్రీడలు ఆడుతున్న విద్యార్థులు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారాం కుక్కునూరు పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు నవీన్ సమీపంలో గల బస్వాపూర్ పాఠశాలకు వెళ్లాలని ఆదేశించారు. కాగా బస్వాపూర్ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు నేడు లీవ్ లో ఉన్నందున మీరు వెళ్లాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎస్జీటీ ఉపాధ్యాయుని ఆదేశించారు. ఎస్ జి టి ఉపాధ్యాయుడు వెళ్లకపోవడంతో బస్వాపూర్ పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉదయం 11:30 గంటలు దాటిన ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు ఆవరణలో క్రీడలు ఆడుతూ కనిపించారు. ఈ విషయమై విద్యార్థుల పేరెంట్స్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రైవేట్ స్కూళ్లకు పంపియలేని మేము ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఇక్కడ ఉపాధ్యాయులు ఉండరు మా పిల్లలకు ఎలా ప్రయోజకులు అవుతారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టులను పెంచి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రయోజకులను చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరుకున్నారు.

ఈ విషయమై కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను వివరణ అడగగా నేను తూప్రాన్ లో డీఈఓ మీటింగ్ కు వెళ్లానని సమాధానం చెప్పారు. అలాగే ఉన్నత పాఠశాలలోని సి ఆర్ పి ఆగమయ్య ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పాఠశాలకు రాలేదని తెలిసిందని గ్రామస్తులు తెలిపారు.

# హై టెన్షన్ లైన్ తో రేడియేషన్ కు అవకాశం

**-హై టెన్షన్ లైన్ వద్దు గ్రామాలను అభివృద్ధి చేయండి.**

**-తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన పోమాల్ పల్లి గ్రామస్తులు.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: అధిక హై టెన్షన్ విద్యుత్ లైన్ల నుండి విద్యుత్ అధిక మొత్తంలో రేడియేషన్ వచ్చి పిల్లలు,వృద్ధులు,జంతువులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని కావున,ఏ హై టెన్షన్ విధ్యుత్ లైన్ మార్కింగ్ మార్చాలని కోరుతూన్నారు పోమాల్ పల్లి గ్రామస్తులు,యువత,చిన్నారులు. మహేశ్వరం నుంచి జడ్చర్ల వరకు పోమాల్ పల్లి గ్రామం మీదుగా నిర్మిస్తున 765 కె వి ఏ హై టెన్షన్ విధ్యుత్ లైన్ మార్కింగ్ మార్చాలని డిమాండ్ చేస్తూ కేశంపేట మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,,,ముందుగా మార్కింగ్ ఇచ్చిన విధంగానే విద్యుత్ లైన్ నిర్మాణం చేపటాలని కోరారు.గ్రామ సమీపంలో నుంచి విద్యుత్ లైన్ వస్తే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమవుతుందని అన్నారు.భవిష్యత్తులో ప్రమాదాలు అవకాశాలు ఉన్నాయని గ్రామస్థులు వివరించారు.అత్యంత పురాణతమైన గ్రామ దేవత గుడి పక్క నుండి ప్రమాదకరమైన విద్యుత్ లైన్ ను తమ గ్రామానికి దూరంగా వేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని కోరారు.భవిష్యత్తులో రేడియేషన్ ద్వారా అనేక రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తాసిల్దార్ ని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్,డిప్యూటీ సర్పంచ్ అనుమగల్ల రమేష్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,చంద్రారెడ్డి,ముత్యాల రెడ్డి,పూజారి రవి శర్మ,మహేష్,నర్సింలు,మస్తాన్ యాదయ్య దాసరి నర్సింలు,మహేష్,తదితరులు ఉన్నారు....

# దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి లండన్ కు ప్రయాణం

**-ఎం కె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్**



అక్షరవిజేత, దేవరకొండ : ఎం.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండకు చెందిన , బి.ఏ ఈ హెచ్పి విద్యార్థి మొహమ్మద్ వహాజ్ హనీఫ్ తండ్రి బాబా. యూనివర్సిటీ ఆఫ్ సెంట్ జాన్ యూకే లో మాస్టర్స్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఎంబీఏ గ్రూప్ లో సీటు పొందడం జరిగింది దేవరకొండ మండలం, దేవరకొండ నల్గొండ జిల్లా తెలంగాణ కు చెందినవాడు. ఇతను తన ప్రాథమిక విద్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరకొండలో పూర్తి చేసుకున్నాడు ఆ తరువాత ఉన్నత విద్యను 2020 ,2023 విద్యా సంవత్సరంలో ఎం.కె .ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో అభ్యసించాడు.తదనంతరం ఉన్నత చదువుల కోసం టోఫెల్ జి.ఆర్ .ఈరాయాల్సిన అర్హత పరీక్ష లన్నింటిలో ఉత్తీర్ణత సాధించి ఈనెల 13న లండన్ కు వెళ్తున్నట్టు తల్లిదండ్రులు రైసా బేగం బాబా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు . ఇతను కళాశాలలో 22- 23 సంవత్సరానికి లియో క్లబ్ ఆఫ్ ఎం.కె .ఆర్. ప్రెసిడెంట్ గా కూడా తన కర్తవ్యాన్ని పూర్తి చేశాడు. మా కళాశాల విద్యార్థి విదేశాలకు వెళ్లడం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామావత్ రవి హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు బందు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపార.

# విఘ్నేశ్వరుని సేవలో భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి కోరుట్ల పట్టణం లోని పలు వినాయక మండపాల వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు. ప్రకాశం రోడ్డు లోని ప్రకాశం యంగ్ స్టార్ యూత్ నిర్వహిస్తున్న విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తోపాటు బీజేపీ, బీజేవైఎం, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీలలో మెడల్స్ సాధించిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జీఎఫ్ కోరుట్ల మండల స్థాయిలో కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ యందు నిర్వహించిన వివిధ స్పోర్ట్స్ విభాగాలలో కోకో , కరాటే అథ్లెటిక్స్ లో కెపిఎస్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది వీరిలో 17 సం లు 1500 మీటర్ గర్ల్స్ రన్నింగ్ విభాగంలో కెపిఎస్ 8 వ తరగతి విద్యార్థిని డి. మానస మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించరని 14 సం ల 400 మీటర్స్ రన్నింగ్ బాయ్స్ విభాగంలో గీతేష్ సోనీ నైన్త్ క్లాస్ రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించగా వీరిని స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ పిటి శంకర్, వనిత అధ్యాపక బృందం అభినందించారు. కేపీఎస్ విద్యార్థులు అకాడెమిక్స్ తో పాటు ఆల్రౌండ్ యాక్టివిటీస్ లలో ఉత్తమ ప్రతిభ కనబరచడం మెడల్స్ గెలుపొందడం గర్వంగా ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై ఫీల్డ్ ఎంక్వయిరీ చేసిన అధికారులు



అక్షర విజేత కొండపాక ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వాటిని అధికారులు గురువారం ఫీల్డ్ ఎంక్వయిరీ చేశారు. మండలంలోని వెలికట్ట శివారులోని పలువురికి చెందిన ప్లాట్లను పరిశీలించారు. రాయపోల్ ఎంపీ ఓ శ్రీనివాస్, ఆర్ ఐ బాలకృష్ణ, ఐబీఏఈ భాగ్యలక్ష్మి సెక్రెటరీ నరసింహులు తదితరులు విచారణ చేశారు.

# పిట్లం తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ నరసింహారెడ్డి



**అక్షర విజేత పిట్లం** పిట్లం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ సందర్శించి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ల జాబితా తయారీ అసెంబ్లీ ఓటర్ల జాబితాకు సంబంధించి పోలింగ్ స్టేషన్ వారీగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం మరియు ఎల్ఆర్ఎస్ సర్వే గురించి సమీక్షించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీవో మండల గిర్ధావార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ లోపాన్ని అధిగమించాలి

### -హాజరైన ఎమ్మెల్యే,జిల్లా వెల్ఫేర్ అధికారిణి,డిప్యూటీ డిఎంహెచ్వో.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు,బాలింతలు,పిల్లల సంక్షేమమం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.గురువారం ఫరూక్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్.శాఖ వారి ఆధ్వర్యంలో పోషణ మాసం 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెల్ఫేర్ అధికారిని పద్మజ రమణ,డిప్యూటీ డిఎంహెచ్వో.డాక్టర్ విజయలక్ష్మి,హాజరయ్యారు.ఇందులో భాగంగా ముందుగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ,ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,జిల్లా అధికారిని మాట్లాడుతూ,,,పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం మరియు పిల్లలు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు బాల్య స్థితిలో ఉన్న యువతుల పోషక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమం అని చెప్పారు. ఈ ఏడాది పోషణ మాసం ప్రత్యేకంగా వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ,అనుబంధ ఆహారం,పోషణ భి పడాయి భి మరియు సాంకేతికత ఉపయోగం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.ఆంగన్వాడీ కేంద్ర స్థాయిల్లో వివిధ కార్యకలాపాలు నిర్వహించబడతాయని ఇందులో అన్ని శాఖల వారు కలిసి పని చేస్తూ, అవగాహన కార్యక్రమాలు,రక్తహీనత పరీక్షలు, క్రమపద్ధతిలో ఆహారం పంపిణీ, ఇతర ఆరోగ్యకరమైన చర్యలను అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్,డాక్టర్ స్రవంతి, సూపర్వైజర్లు విజయలక్ష్మి సంధ్యారాణి దివ్య వెంకటమ్మ అందాలు, జయలక్ష్మి, మీనా జోత్స్న రేణుక లక్ష్మీబాయి,సమంత, పోషణ అభియాన్ బృందం హర్షిత రెడ్డి,మంజుల రూపారాణి,డిడిఆర్ కే సుస్మిత, జయశ్రీ, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# గౌరారం లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత పిట్లం.** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. పేదవారికి కంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో శ్రేయస్కర్మని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ మరియు కంటి వైద్య సిబ్బంది మరియు పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బోర్పాట్ల ఆరంభిందో ఆప్టోరియా పరిశ్రమ ముందు 3 వ రోజు ధర్నా విరమణ

### -బోర్వట్ల గ్రామ కార్మికుల జాబితా తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్న అపిటోరియ కంపెనీ యాజమాన్యం



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** బోర్పాట్ల లో ఆప్టోరియ కెమికల్ పరిశ్రమ ముందు గత మూడు రోజులుగా జరుగుతున్న ధర్నాకి కాంట్రాక్టు కార్మికులు తాత్కాలిక విరామం పలికారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతొ నిరసన దీక్షలు తాత్కాలికంగా విరమిస్తున్నటు కార్మికులు తెలిపారు. గత మూడు రోజులుగా స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని స్థానిక యువత పోరు బాట పట్టింది. స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిరసన దీక్షలు చేపట్టారు. ఇరుగు పొరుగు రాష్టాల నుండి కార్మికుల ను తెచ్చుకొని స్థానికులకు తీర్వ అన్యాయం చేస్తుండ డాన్ని గమనించిన యువత పోరుబాట పట్టింది. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్, ఈస్టు గోదావరి, వెస్ట్ గోదావరి, కాకినాడ వంటి పట్టణాల నుండి మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులను తీసుక వచ్చి బోర్పాట్ల గ్రామంలో ఆప్టోరియా పరిశ్రమలో పనిచేపిస్తూ వారినే పర్మినెంట్ చేస్తున్నారని ఆరోపిస్తూ సమ్మె సైరన్ ఊదారు. ప్రతిరోజు ఈ పరిశ్రమ విష వాయువులు పీలుస్తూ, కాలుష్యపు నీటిని సేవిస్తూ జీవనం సాగిస్తున్న బోర్పాట్ల పరిసర ప్రాంతాల్లో నివసించే యువతకు మాత్రం ప్రరిశ్రమ యాజమాన్యం మొండి చెయ్యి చూపిస్తుండడాన్ని స్థానికులు వ్యతిరేకించారు. స్థానికులను కాంట్రాక్టు కార్మికులుగా, తోట మాలీలుగా పనిచేపిస్తూ అవమాన పరుస్తున్న తీరు పై గళమెత్తారు. ఆప్టోరియా ప్రరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల న్యాయమై సమస్యలను పరిష్కరించాలని, జిన్నారం సిఐ సుధీర్ కుమార్ , హత్నూర ఎస్ఐ సుభాష్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేశారు. దీనితోస్పందించిన హెచ్ ఆర్ అశ్విని కుమార్ ధర్నా చౌక్ దగ్గరికి వచ్చి కార్మికుల తొ మాట్లాడారు. అరబిందో ఆప్టోరియా పరిశ్రమ మీ అందరిదీ మీరు జాగ్రతగ పని చేసుకోవాలని సూచించారు. బోర్పట్ల గ్రామస్తుల కార్మికుల జాబితా తమకు ఇవ్వాలని ఆందోళన కారులను అడిగారు. తదుపరి తాము పరిశ్రమ యాజమాన్యం దుష్టికి తీసుకెల్లి స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళనలు తాత్కాలికంగా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు కమలాకర్ నాయకులు మల్లేశం, నాగరాజు, బాలయ్య, మల్లేశం, చింటూ, కంపెనీ యాజమాన్యంతో చర్చలు సఫలం కావడంతో కంపెనీ యాజమాన్యానికి, అటు పోలీసులకు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతులకు నాణ్యమైన దిగుబడి అందించడమే పొలంబడి ఉద్దేశం



**గోపాలపురం మండలం అక్షర విజేత,** రైతులకు నాణ్యమైన దిగుబడి అందించడమే పొలంబడి ఉద్దేశం అంటున్న జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ్ తెలిపారు. మండలంలోని చిట్యాల గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లు అనుకొండ శ్రీనివాసరావు మరియు నరసింహారావు బృందంతో కలిసి పొలంబడిని కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం తరుణంలో అక్కడక్కడ ఆకుముడత, ఖండం, తొలిచూ పురుగులు వర్షాలు పడటం వల్ల పురుగులు ఉధృతి అక్కడక్కడ తగ్గిందని కాబట్టి అనవసరంగా ఇటువంటి తెగులు మందులు పిచికారి చేయొద్దని ఎరువులు వేసేటప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు కూడా ఆ ముందు ప్యాకెట్ పై ఉన్న నిబంధనలు చదివి ఆ పంటకు వాడడానికి తయారు చేశారో లేదో అనే అవగాహనతో మాత్రమే వినియోగించాలని తెలిపారు. అధిక గడత ఉన్న పురుగు మందులను వాడడం వల్ల మిత్ర పురుగులు నశిస్తాయని దానివలన శత్రు పురుగుల ఉద్రిక్త పెరిగే అవకాశం ఉందని తెలిపారు. సమగ్ర సాస్య రక్షణ, సమగ్ర పోషక యజమాన్యం పాటించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించవచ్చు తద్వారా పర్యావరణ పరిరక్షణ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ. డి. ఏ. ఎస్. జయ రామ, లక్ష్మీ, కొవ్వూరు ఏ. డి. ఏ. పి. చంద్రశేఖర్, ఏ. ఓ. బి. రాజారావు, సిబ్బంది వీరలక్ష్మి మణికంఠ, దివ్య, రైతులు పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు నీటి మునిగిన ఎగరాకు 20 కేజీల యూరియా మరియు 15 కేజ పొటాష్ వెయ్యాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు

# నకిలీ విలేకర్ అరెస్ట్

### – హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న వైనం

### –బిల్డర్ ఫిర్యాదుతో కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలింపు



**అక్షర విజేత పటాన్చెరు** హైడ్రా పేరుతో బిల్డర్ ను బెదిరిస్తూ తనకు అడిగినంత చెల్లింపులు చేస్తే ఫిర్యాదు చేయనని డిమాండ్ చేసిన మొత్తం డబ్బులు ఇవ్వాలని నాకు పై స్థాయి అధికారులు తెలుసని బెదిరింపులకు పాల్పడుతున్న నకిలి విలేకరులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు

సంగారెడ్డి జిల్లా ఎస్పీ

మాట్లాడుతూ అమీన్ పూర్ మండలంలోని బీరంగూడ లో జయలక్ష్మి నగర్ నివాసం ఉంటున్న జన్వాడే రవి తండ్రి కాశీనాథ్, వయసు: 36 సంవత్సరాలు నివాసం జయలక్ష్మి నగర్ అమీన్పూర్ మండలంలోని సి.బి.ఆర్ కాలనీలో ఫ్లాటు ఖరీదు చేసి, దానిపై గతం లో జి+2 ఇంటి నిర్మాణం చేశారు ప్రస్తుతం రెండో అంతస్తు పనులు చేస్తుండగా, రామచంద్రపురం సాయి నగర్ కాలనీ చెందిన దగుడు రాము తండ్రి లక్ష్మణరావు, వయసు: 42 సంవత్సరాలు, వృత్తి: "మన వార్త" రిపోర్టర్ అనే వ్యక్తి. ఫిర్యాది జన్వాడే రవి బిల్డింగ్ వద్దకు వచ్చి, తన బిల్డింగ్ ప్రభుత్వ స్థలంలో నిర్మించినావాని, ఇట్టి నిర్మాణానికి జి+2 వరకు మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదిని భయభ్రాంతులకు గురి చేస్తూ, తాను ప్రతి రోజు ఎమ్మార్వో కి, ఆర్డీవో కి ఫోన్లో మాట్లాడుతానని , హైడ్రా కమిషనర్ రంగనాథ్ తనకు బాగా తెలుసునని ఫిర్యాదు యొక్క నిర్మాణం పనులు నిలిపి వేస్త ,అలా చేయకుండా ఉండాలంటే పిర్యాదు రవి తనకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే బిల్డింగ్ గురించి తన పత్రికల్లో రాసి బిల్డింగ్ కూల్చి వేయిస్తా నని తనకు పాతబస్తీకి చెందిన చాలామంది పహిల్వాన్లు తెలుసునని, డబ్బులు ఇవ్వకపోతే ఫిర్యాదు అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడినాడని, జన్వాడ రవి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన అమీన్ పూర్ పోలీసులు బెదిరింపులకు పాల్పడిన దగుడు రామును తేది:12-09-2024 నాడు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎవరైనా హైడ్రా పేరుతో, బెదిరింపులకు పాల్పడితే అట్టి వ్యక్తుల గురించిన సమాచారాన్ని నేరుగా నా నెంబర్ 8712656777 కు ఫోన్ ద్వారా గాని వాట్స్ ఆప్ ద్వారా గాని సమాచారం అందించాలని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

-అట్టహాసంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ క్రీడలు



**అక్షర విజేత కొండపాక** పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. కొండపాకలో గురువారం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యం కలిగిస్తాయన్నారు. చదువుతూనే క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు.విద్యార్థులు రోజువారి దైనందిక జీవితంలో క్రీడలు నేర్చుకోవాలన్నారు. క్రీడలతో ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కొనే శక్తినిస్తాయన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. అండర్ 14 అండర్ 17 క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఎం ఎన్ ఓ విఠల్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, రామచంద్రం, పిడి భాస్కర్ రెడ్డి, ఉప్పలయ్య , శుభాకర్ రెడ్డి, బాబు, రాధిక, పద్మ ఎంఐఎస్ సురేందర్, సిఆర్పి బాలకిషన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈరోజు సూర్యాపేట గణేష్ నవరాత్రుల సందర్భంగా 43 వ వార్డ్ కౌన్సిలర్ నామ అరుణ - ప్రవీణ్ ఆధ్వర్యంలో



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:** పలు గణనాథుల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని ఆ గణనాథుని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకోవడం జరిగింది.

## పోతుల బొగుడ లో మంచినీటి సమస్యను పరిష్కరించిన పి ఏ సి ఎఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోనిపోతులబొగుడ గ్రామంలో గ్రామ ప్రజలు మాకు నీటి సమస్య ఉందని చెప్పడంతో గత కొన్ని రోజుల క్రితం బోరు వేయించడం జరిగింది.

గ్రామ ప్రజల మాట కొరకు తన సొంత నిధులతో అక్షరాల 40000 రూపాలతో బోరు సింగల్ పేస్ మోటర్, షటర్, కేబుల్, పైప్ గ్రామస్తులు ద్వారా గ్రామానికి పంపించి నీటి సమస్య తీర్చిన శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి . గ్రామస్తులు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, సిద్దిరములు, పందుల వెంకట్ ,కృష్ణ గౌడ్ ,గద్దె బాబు, కుశం రాములు , గడ్డం కుమార్ ,మనేపల్లి నర్సింలు, సురేష్ రాము, మంద బాల్ రాజు, మంద మహేష్, మంద వేణు, మంద నవీన్ కుమార్ ,మంద సంజీవ, మంద నవీన్, మంద విష్ణు, మరియు పోతులబోగూడ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదోల్ లో గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాట్లు.జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** శుక్రవారం ముదోల్ లో గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ముదొల్ లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలను ఎస్పి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గంలో ఇతర శాఖల యొక్క సమన్వయముతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా అధిక సౌండ్ నిచ్చే డీజే లు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని గ్రామాల్లోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల. భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్. ముదోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , ఎస్ఐ సాయి కిరణ్, మరియు ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును కాపాడుకుందాం

- ప్రభుత్వమే సంక్షేమ పథకాలను అందివ్వాలి.
- ఈ నెల 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**అక్షర విజేత కొండపాక** తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద,సహజ మరణ,శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కొండపాక మండలం వెలికట్ట అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు విడుదల చే. ఈ సందర్భంగా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన చొప్పరి రవికుమార్ సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్యలు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని అన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందివ్వాలని కోరుతూ 18న జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 18న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు మెరుగు కిష్టయ్య,అమ్ముల సాయిలు, వ్య.కా.స. నాయకులు కొమురవెల్లి కనకయ్య,అమ్ముల యాదయ్య,ఉడుత చంద్రయ్య, పెరుగు మల్లేశం,అమ్ముల కనకయ్య,దొమ్మట ఎల్లయ్య, మేరుగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

-పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని,ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని 16వ వార్డులో బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ ప్రారంభించారు స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వినాయకునికి పూజలు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.జ్ఞానం,శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తామని తెలిపారు.ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత,సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం,సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.600 మందికి అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, స్థానిక కౌన్సిలర్ మాధవి అనిల్ కౌ న్సిలర్ పేర్ల యమునా జంపన్న,నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి,ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, టి విక్రాంతు, సరిత స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com